మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగుళాంబ గద్వాల /నారాయణపేట



# కేసీఆర్ అవినీతితో..
# కాళేశ్వరం కుప్పకూలింది..!



సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

**ఉమ్మడి పాలమూరులో ఎన్నో ప్రాజెక్టులు కాంగ్రెస్ కట్టింది**
**9 ఏండ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం,వారి నాయకులే బాగుపడ్డారు ?**
**రైతులు,నిరుద్యోగుల ఆత్మహత్యలకు కేసీఆర్ కారణం ?**
**రూ.5 లక్షలతో రైతుల ఆత్మహత్యలను వెలకట్టిన కేసీఆర్,నిరంజన్ రెడ్డి**
**నీళ్ల నిరంజన్ రెడ్డి కాదు.కమీషన్ల నిరంజన్ రెడ్డి**
**తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర షోషించిన చిన్నా రెడ్డి**
**పాలమూరు బిడ్డనైనా నాకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించాలి**
**వనపర్తి బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి**



మాట్లాడుతున్న మాజీ మంత్రి చిన్నా రెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి చిన్నా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 21,ప్రభాతవార్త :** 9 ఏండ్ల కేసీఆర్ అవినీతి పాలనతో...కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిపోయిందని... రూ.లక్షల కోట్లు దోపిడి చేసి కేసీఆర్ కుటుంబ,వారి నాయకులే బాగుపడ్డారని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విమర్శించారు.మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి పాలిటెక్నిక్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన కేసీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.స్వాతంత్ర సమన యోధుడు సురవరం ప్రతాపరెడ్డి ఇక్కడి మొదటి సారిగా ఎమ్మెల్యే, మంత్రి అయిన నిరంజన్ రెడ్డి మాత్రం గుడి,బడి సంతలువదలకుండా వందల భూములు కబ్జా చేస్తూ ఫామ్ హౌస్లు కట్టుకుంటున్నాడని ఆరోపించారు.ఉద్యమ సమయంలో లేని భూములు,ఇన్ని వందల,ఎకరాలు,వందల కోట్లు ఎక్కడివని ప్రశ్నించారు.నీళ్ల నిరంజన్ రెడ్డి అని అన్నారు.వనపర్తి మంత్రి.నిరంజన్ రెడ్డి కమీషన్ల నిరంజన్ రెడ్డి అని ఆన్నారు.వనపర్తి మంత్రి. నిరంజన్ రెడ్డి పంచే కట్టుకొని పొలాల్లో తిరుగుతున్నాడని... లాంచ్ వేసుకున్నోడు లాల్ బహదూర్ శాస్త్రి కాలేదు...పంచే కట్టుకున్న ప్రతి ఒక్కడు రాజశేఖర్ రెడ్డి కాలేదని ఏద్దేవా చేశారు.సిరిసిల్ల,సిద్దిపేటకు భారీగా నిధులు కేటాయిస్తూ ఉమ్మడి పాలమూరును కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు.పాలమూరు ప్రజల ఆశీస్సులతో ఈ స్థాయిలో ఉన్నానని,వెనుక బడిన ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించాలని రేవంత్ రెడ్డి కోరారు. వనపర్తిలో పాఠశాలలు,కళాశాలలు పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని,అఖరికి కేసీఆర్ చదువుకునే కళాశాల కట్టింది కూడా కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా,బిర్లా మందిర్ వద్ద బించం ఎత్తుకునే వారని ఏద్దేవా చేశారు.నిరుద్యోగుల ఆత్మ బలిదానలతో ఏర్పడిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబ, వారి నాయకులకే ఉద్యోగాలు వచ్చాయని,మూడో సారి కేసీఆర్ సీఎం అయితే మనవడు కూడా మంత్రి అవుతాడని విమర్శించారు.ఉమ్మడి పాలమూరులో కాంగ్రెస్ ఎన్నో ప్రాజెక్టులు కట్టిందని,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరారు.కాంగ్రెస్ తప్పకుండా వాల్మీకులకు న్యాయం చేస్తుందన్నారు. కేసీఆర్,నిరంజన్ రైతుల ఆత్మ హత్యలకు రూ.5 లక్షల భీమా వెలకట్టరని.. పంటల భీమా,విత్తన భీమా ఉంటే రైతుల ఆత్మహత్యలు జరగ వని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎకరాకు రూ.15 వేలు,భూమి లేని వారికీ రూ.12 వేలు ఇస్తుందన్నా రు. కేసీఆర్ ను బొంద పెడితే అత్తకు రూ.4 వేలు,కోడలుకు రూ.2,500 ఇస్తుందని,రాష్ట్రంలో జరిగే కీలక పరిణామం వనపర్తి నుంచే జరగాలని పేర్కొన్నారు.వనపర్తి అంటేనే చదు వులకు నిలయమని,చదువుకున్న వారికీ రూ.5 లక్షల బ్యాంకు గ్యారంటీ ఇస్తామని వెల్లడించారు.పాలమూరు ప్రజల వలసలు ఆగాలంటే,పాలమూరు బిడ్డకు శక్తి నివ్వాలని,అందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.సభలో మార్పు కావాలంటే,కాంగ్రెస్ రావాలి,,,కేసీఆర్ బైబై అని ప్రజలతో రేవంత్ రెడ్డి నినాదాలు చేయించారు.

**పాలమూరు రంగారెడ్డికి జాతీయ హెూదా : మాజీ మంత్రి చిన్నారెడ్డి**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వలసలకు నిలయమైన పాలమూరు రంగారెడ్డికి జాతీయ హెూదా కల్పించేలా రేవంత్ రెడ్డి చూడాలని మాజీ మంత్రి. చిన్నారెడ్డి సభలో కోరారు. వనపర్తిలో 10వేల ఎకరాల ఫారెస్ట్ భూమి ఉందని, ఇక్కడ ఇండ్రస్టిరియల్ సెంటల్,ఫారెస్ట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు.కేసీఆర్ కేబినెట్లో అత్యంత అవినీతి పరుడు ఇక్కడి మంత్రి.నిరంజన్ రెడ్డి అని చిన్నా రెడ్డి నిప్పులు చెరిగారు.

**నియంత పాలన నుంచి వనపర్తిని కాపాడాలి : తూడి మేఘా రెడ్డి**

నిరంజన్ రెడ్డి నియంత పాలన నుంచి వనపర్తిని కాపాడాలని..లేకపోతే గుడి,బడి,సంతలు...ఆఖరికి మన ఇంటి ముందు ఉన్న స్థలాలు కబ్జా చేస్తాడని కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డి విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక...కారు పెద్దుకు,నిరంజన్ రెడ్డి ఫామ్ హౌస్ కు వెళ్లడం ఖాయమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు శివ సేనా రెడ్డి,కర్ణాటక మంత్రి.సుధాకర్,మాజీ మంత్రి.మల్లు రవి,జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్,పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్,మాజీ ఎంపీపీ శంకర్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,కోట్ల రవి,ఎండి.బాబా తదితరులు ఉన్నారు.



వనపర్తి సభకు హాజరైన జనం

## శిక్షణా కేంద్రాల పరిశీలన..



శిక్షణ కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఎన్నికల పరిశీలకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 21 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ పార్టీకి నిర్వహిస్తున్న 2వ విడత శిక్షణా కార్యక్రమాన్ని, అలాగే మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ సిబ్బందికి ఎంవిఎస్ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నియమితులైన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా,పోలీస్ పరిశీలకురాలు ఇళక్కియా కరుణాకరన్‌లతో కలిసి పరిశీలించారు. మంగళవారం ఆయన పై రెండు కేంద్రాలను సందర్శించి పిఓ, ఏపిఓ, ఓపిఓలకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమంతో పాటు, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లను పరిశీలించారు. దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నటరాజ్, ఏఆర్ఓలు ఉన్నారు.



శిక్షణ కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఎన్నికల పరిశీలకులు

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి..

**శిక్షణ కలిగి ఉండాలి: సాధారణ పరిశీలకులు బిపి చౌహాన్**

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 21 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి సంక్షేమ గురుకుల పాఠశాలలో శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేయనున్నదన్నారు. మంగళవారం ఉదయం సిపిఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి శిక్షణ కలిగి ఉండాలని, పోలింగ్ కేంద్రంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సాధారణ పరిశీలకులు బిపి చౌహాన్ జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష ఆర్ఓల తో కలిసి పై వారికి తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని పిఓ/ఎపిఓలకు సహకరించాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సమయానికి చేరుకోవాలన్నారు. ఈవిఎం పై అవగాహన కలిగి ఉండాలని, టెండర్ లేదా సవాలు చేయబడిన ఓటును ఎలా పరిష్కరిం చాలనే విషయాన్ని తెలిసుండాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ముగ్గురి కంటే ఎక్కువ ఓటర్‌లను పోలింగ్ కేంద్రంలో ఉండకుండా చూడాలన్నారు. ఫార్మ్ 17పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సిరా వినియోగంపై తెలియపరిచారు. పోలింగ్ కేంద్రంలో 3 కంటే ఎక్కువ మందిని అనుమతించరాదని సూచించారు. ప్రతి అరగంటకు ఒక్కసారి నమోదైన పోలింగ్ ఒకరికి ఒకరు పరితపిస్తూ ఉండాలన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఓపిఓలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం పోలీస్, ఎంపిడిఓలు పంచాయతీ సెక్రెటరీ, ఉపాధ్యాయులు తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ రూపంలో వినియోగించుకున్నరు. పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై ఎన్నికల అనంతరం పోలీస్, ఎంపిడిఓలు పంచాయతీ సెక్రెటరీ, ఉపాధ్యాయులు తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ రూపంలో వినియోగించుకున్నారు. పోస్టల్ వినియోగంపై ఎన్నికల నిర్వహణ సిబ్బందికి తగు సూచనలు తెలియజేస్తూ డిక్లరేషన్ ఫార్మ్ ఎను పరిశీలించిన అనంతరం ఓటు వేయడానికి అనుమతించాలని ఓటరు ఐడి ప్రూఫ్‌ను పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా అదన పు కలెక్టర్ మక్తల్ రిటర్నింగ్ అధికారి మయాంక్ మిత్తల్, అదనపు కలెక్టర్ అశోక్, నారాయణపేట రిటర్నింగ్ అధికా రి రాంచందర్, గోపాల్‌నాయక్, నర్సింగరావు, ట్రైనర్లు, మాస్టర్ ట్రైనర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతున్న సాధారణ పరిశీలకులు బిపిన్ చౌహాన్, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించాలి..

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 21 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ శ్రీపురం రోడ్డులో ఏర్పాటు చేసిన నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎన్నికల సిబ్బంది శిక్షణ కేంద్రంలో ఉన్న పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ శ్రీపురం రోడ్డులో ఏర్పాటు చేసిన నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎన్నికల సిబ్బంది 2వ విడత శిక్షణ కేంద్రం వద్ద పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలె ట్‌ను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై సిబ్బందికి అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది 4959 మంది ఎన్నికల సిబ్బంది ఫామ్ 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు ధరఖాస్తులు చేసుకున్నారని, అందులో నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ 3 నియోజకవర్గాల పరిధికి చెందిన 3219 మంది ఓటర్లు ఉండగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల పరిధికి చెంది 1740 మంది ఓటర్లు తమ పోస్టల్ బ్యాలెట్ వినియో గానికి ధరఖాస్తులు చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇతర జిల్లాలోని నియోజకవర్గాల్లో ఓటు ఉన్న సిబ్బంది నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో వినియోగించుకోవాలన్నారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల ఓటర్లు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లతో పాటు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని సూచించారు. పోస్టల్ బ్యాలెట్‌కు ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్న ప్రభుత్వ ఉద్యోగులు



పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకుంటున్న ఉద్యోగులు

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 21 ప్రభాతవార్త :** నారాయణపేటలో 101,మక్తల్ నియోజకవర్గంలో 210 మంది ఉద్యోగులు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయబడిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని అలాగే సోమవారం 125 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఉద్యోగులు ఉదయం 9.30 గం.ల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రం వద్ద హాజరై - మిగతా4లో..

## సీఎం సభను విజయవంతం చేయాలి..

**అన్ని కుల, మత సంఘాల పెద్దలు తరలిరావాలి**
**పదేళ్లలో దవాఖానాలు, రోడ్లు, విద్య, వైద్యం అన్ని అభివృద్ధి చేశాం**
**సర్వ మతాలకు ఆత్మగౌరవ భవనాలు**
**పొరపాటున కాంగ్రెస్ ఓటేస్తే అన్ని ఆగిపోతాయి**
**శిల్పారామం గేట్లు, ఐలాండ్, ఇతర సామాన్లను అమ్ముకుంటారు**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 21 ప్రభాతవార్త :** పదేళ్ల కిందట కూడా కెసిఆర్ మహబూబ్‌నగర్ పర్యటనకు హెలికాప్టర్‌లో వచ్చారని, మళ్లీ మహబూబ్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభకు హెలికాప్టర్‌లో వస్తున్నారని అప్పటికి, ఇప్పటికి జరిగిన అభివృద్ధి చూసి చాలా సంతోషపడతారని ఎక్సైజ్‌శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ లో ఎందుకు పుట్టామని గతంలో బాధపడేవారని, ఇప్పుడు చూస్తే ఇక్కడ ఎందుకు పుట్టలేదని బాధపడతారని చెప్పారు. పట్టణంలో రోడ్ల డివైడర్లు జంక్షన్‌లో అభివృద్ధి శిల్పారామం, మిని ట్యాంక్‌బండ్, ఐలాండ్, నెక్లెస్‌రోడ్, బైపాస్ రోడ్డు, ఐటి టవర్, మన్యంకొండ ఆలయ అభివృద్ధి కల్వరి టెంపుల్, అబ్దుల్ ఖాదర్ దర్గాతోపాటు, హజ్‌హౌస్, ఇంజనీరింగ్ కళాశాలకు జిఓ మంజూరు అయిందని చెప్పారు. గాంధీ తరహాలో వెయ్యి పడకలతో ఆధ్యాత్మిక సూపర్ స్పెషాలిటీ దవాఖానా పనులు కేవలం 5నెలల్లో 50 శాతంపైగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. పేద వాడికి అన్ని రకాల వైద్య సౌకర్యాలు మహబూబ్‌నగర్‌లోనే అందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. అమర్‌రాజా కంపెనీతో పదివేల ఉద్యోగాలు లభిస్తాయని, లక్ష ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు.

**50 ఏళ్లు వెనక్కిపోతాం...**

గత పది ఏళ్లలో జరిగిన అభివృద్ధి మళ్లీ కొనసాగాలంటే బిఆర్‌ఎస్ ప్రభుత్వమే రావాలని, పొరపాటున కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే తిరిగి 50 ఏళ్లు వెనక్కి పోతామని చెప్పారు. వెయ్యి పడకల దవఖాన ఆగిపోతుందని, తీగల వంతెనను ఇనుప సామాన్లకు అమ్ముకుంటారని, శిల్పారామం - మిగతా4లో..

# పాలమూరు జిల్లాకు నా జీవితం అంకితం...

- సీఎం కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ...
- మర్రి, నాగంల బాగోతం ఈ ప్రాంత ప్రజలకు తెరిచిన పుస్తకం...
- దొరల పాలనను బొంద పెట్టి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తాం..
- పాలమూరు బిడ్డల మంచితనం, మర్యాదను అవమానిస్తే పాతరేస్తాం:టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి



పజలకు అభివాదం చేస్తున్న టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి



విజయభేరి సభలో ప్రసంగిస్తున్న టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి/బిజినపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త :మన పాలమూరు కష్టాలు నాకు తెలుసు... నేను ఇదే మట్టిలో పుట్టిన..రేపు చనిపోతే ఈ మట్టిలోనే కలుస్తానని.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి భావోద్వేదంతో పేర్కొన్నారు. ఈ పాలమూరు జిల్లాకు నా జీవితం అంకితమని, ఈ జిల్లా బిడ్డగా తనను ఆశీర్వదించి పాలమూరులో ఉన్న 14 అసెంబ్లీ స్థానాలను మీరు గెలిపించండి... రాష్ట్ర వ్యాప్తంగా 100 సీట్లు సాధించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ....నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రాంతానికి విముక్తి కలిగిన తర్వాత మొట్టమొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ఈ పాలమూరు ముద్దుబిడ్డ అని, 75 సంవత్సరాల తర్వాత ఈ పాలమూరులో పుట్టిన నల్లమల్ల ప్రాంత ముద్దుబిడ్డగా నన్ను సోనియమ్మ పీసీసీ అధ్యక్ష పదవిని చిన్న వయస్సులోనే ఇచ్చి అవకాశం కల్పించారని, పాలమూరు బిడ్డగా ఈ అవకాశాన్ని ఇచ్చిన నాకు ఈ ప్రాంత వాసులు పెద్ద మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రాంత బిడ్డలకు ఎంతో మందికి అవకాశమిచ్చారు, మీ బిడ్డగా నాకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాలమూరును పసిడి పంటలతో, పచ్చని పర్లతోని ప్రశాంత వాతావరణంలో ప్రపంచపటంలో నిలబెట్టే బాధ్యత నేను తీసుకున్నానన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నన్ను కాంగ్రెస్ పార్టీలో ఉద్దండులు ఉన్న పార్టీలో నాకు టీపీసీసీ అధ్యక్షునిగా అవకాశం రావడం ఎంతో అరుదు. మర్రి జనార్దన్‌రెడ్డి గురించి నాగం, నాగం జానర్ధన్‌రెడ్డి గురించి మర్రిలు చెప్పారని, కొత్తగా కూచకుళ్ల రాజేష్‌రెడ్డి చెప్పాల్సిన అవసరం లేదని, వారిద్దరి బాగోతాలు ఈ ప్రాంత ప్రజలకు తెరిచిన పుస్తకం లాంటిదన్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో దామోదర్‌రెడ్డి స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సన్నిహితంగా ఉండి నీతికి, నిజాయితీకి మారుపేరుగా పాలమూరు జిల్లాలో మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. నాగం, మర్రిలకు మద్దతుగా ఉండి వారు ఎమ్మెల్యే పదవులు చేపట్టడానికి కృషి చేసిన వ్యక్తి దామోదర్‌రెడ్డి అని కొనియాడారు. 40 ఏళ్లు చేసిన సేవకు ప్రతిఫలంగా ఆయన కుమారుడు రాజేష్‌రెడ్డిని రాబోవు 30 ఏళ్లు మీ కష్ట నష్టాల్లో తోడుగా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించామని, దామోదర్‌రెడ్డి మద్దతుతో రాజేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణలోని పాలమూరు ప్రజలు ఏదీ కావాలన్న అడుక్కునే పరిస్థితి మనదని, మన వెనుకుబాటు తనం మీద ప్రపంచ పటంలో నమూనాగా చూయించి వేలాది కోట్ల రూ॥లు తెచ్చి వాళ్ల ప్రాంతాలకు తరలించుకున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు బిడ్డలు, వలస కూలీలు తెలంగాణ రాష్ట్రం వస్తే తమ బతుకులు బాగుపడుతాయని, కేసీఆర్‌ను ఎంపీగా గెలిపిస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని 2009 ఎంపీ ఎన్నికల్లో గెలిపించి పార్లమెంట్‌కు మన భుజాలపై ఎక్కించుకొని పల్లకిలో ఢిల్లీకి పంపిస్తే... పాలమూరుకు అన్యాయం తప్ప సేవ చేసిన పాపన పోలేదని దుయ్యబట్టారు. పాలమూరులో వలసలు, ఆత్మహత్యల నివారణ, అభివృద్ధి చెందకపోవడానికి కారణం ముమ్మాటికి కేసీఆరేనన్నారు. బీఆర్‌ఎస్ 9 ఏళ్ల పాలనలో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయకుండా పాలమూరు జిల్లాకు అన్యాయం చేశారని విమర్శించారు. రైతులు, యువత, మహిళలకు బీఆర్‌ఎస్ పార్టీ పూర్తిగా అన్యాయం చేసిందని, డిసెంబర్ 9న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని, దొరల పాలనను బొంద పెట్టి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొని రావడం తథ్యమన్నారు.పాలమూరు బిడ్డల మంచితనం, మర్యాదను అవమానిస్తే పాతరేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలో ప్రాజెక్టులు పూర్తి చేసి 75 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. సీఎం కేసీఆర్ సొంత ఊరు చింతమడకలో బడి, గుడి, రోడ్డు చివరికి కేసీఆర్ చదివిన కళాశాలను నిర్మించింది ఇందిరమ్మ రాజ్యామని గుర్తించాలన్నారు. ఈ దేశానికి కంప్యూటర్, విద్య, ఐటీ చదువులను పరిచయం చేసింది నాటి ప్రధాని రాజీవ్‌గాంధీ అని, ప్రపంచానికి ఐటీ నిపుణులను అందించింది ఇందిరమ్మ రాజ్యామని కేసీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 70వేల కోట్ల ఆదాయాన్ని పది జిల్లాల తెలంగాణ రాష్ట్రానికి అందించింది ఇందిరమ్మ రాజ్యమని, తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వకపోతే కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా వద్ద లేకా, బిర్ల మందిర్ టెంపుల్ వద్ద బిచ్చం ఎత్తుకునేవారని పేర్కొన్నారు. మొట్టమొదటిసారిగా కేసీఆర్ సింగిల్‌విండో డైరెక్టర్‌గా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే అవకాశాన్ని ఇచ్చిందని, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీయేనన్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2లక్షల రుణమాఫీ, ఏడాది లోపు రూ.2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి తాగునీరు అందిస్తామన్నారు. ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, రూ.లక్ష నగదు, రైతు భరోసాగా ఎకరానికి రూ.15వేలు, ఉపాధి కూలీ కార్డు ఉన్న వారికి ఏడాదికి రూ.12వేల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. వెయ్యి జన్మలెత్తిన ఈ పాలమూరు రుణాన్ని తీర్చుకోలేనని, మీ బిడ్డగా ఆశీర్వదించి పంపాలని కోరారు. కార్యక్రమంలో టీజేఏసీ చైర్మన్ కోదండరాం, మాజీ ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీ మందా జగన్నాథ్, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రోహిణిరెడ్డి, జెడ్పీటీసీ సుమిత్ర హరిచరణ్‌రెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు.



విజయభేరి సభకు తరలివచ్చిన అశేష జనవాహిని




## సరైన నాయకుడిని ఎన్నుకోండి

- ఓటరు చైతన్య కార్యక్రమంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 21 ప్రభాతవార్త:** నవంబర్ 30 తేదీన నిర్వహించనున్న పోలింగ్‌లో ఆలోచించి ఓటువేసి సరైన నాయకున్ని ఎన్నుకోవాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్ర అన్నారు. ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా మంగళవారం రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నలంద ఆటో స్టాండ్ సమీపంలోఉన్న ఎస్‌సి పోస్టు మెట్రిక్ బాలికల వసతి గృహంలో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కు కలిగిన విద్యార్థులందరు వారితోపాటు, వారి తల్లిదండ్రులతో కలిసి ఆలోచించి 30వతేదీ నిర్వహించే శాసనసభ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని, సరైన నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు. విద్యార్థినిలు బాగా చదవుకుని ఉన్నత స్థానంలో నిలవాలని ఆయన అన్నారు. ఓటర్లు వారి ఓటుహక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని, స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటర్లు వారు ఓటు హక్కను వినియోగించుకోవచ్చని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సి విజిల్, 1950, ఓటరు హెల్ప్‌లైన్, సువిధ తదితర యాప్‌లపై వివరించారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు డా. కుందన్‌యాదవ్ మాట్లాడుతూ, ఓటుహక్కు కలిగి ఉన్న ప్రతి విద్యార్థి తప్పనిసరిగా వినియోగించు కోవాలని కోరారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని, ఎప్పుడైనా అపజయాలు ఎదురైతే కుంగిపోవద్దని, పట్టుదలతో అనుకున్నది సాధించాలని పిలుపునిచ్చారు. స్వీప్ నోడల్ అధికారి, డీఈఓ రవిందర్ తదితరులు హాజరయ్యారు.


పాల్గొన్న విద్యార్థులు

## బర్రెలక్క టీమ్‌పై దాడి.. రక్షణ కల్పించాలంటూ ధర్నా


రక్షణ కల్పించాలంటూ విలపిస్తూ ధర్నాకు కూర్చున్న బర్రెలక్క

**కొల్లాపూర్, నవంబరు 21 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా బర్రెలక్క అలియాస్ కర్నె శిరీష నిరుద్యోగుల తరపున నామినేషన్ వేసి బరిలో నిలిచారు. పోటీలో నిలబడడంతో ఆమె విజిల్ గుర్తు ఎలక్షన్ కమిషన్ కేటాయించింది. స్వతంత్ర అభ్యర్థిగా నిలబడ్డ ఆమెకు రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా మిత్రులు వివిధ మేధావులు అండగా నిలిచారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు సైతం ప్రచారం చేయడానికి ఆమె వెంట తిరుగుతున్నారు. ఈ క్రమంలో పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తుండగా తన తోడ బుట్టిన తమ్ముడైన భరత్‌పై ఏ పార్టీయో తెలియని వ్యక్తులు దాడి చేసినట్లు ఆమె విలపిస్తూ ఒక విడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. దీంతో కొల్లాపూర్‌లో హై టెన్షన్ వాతావరణం ఏర్పడింది. ఇప్పటికే అభ్యర్థులు వారి వారి ప్రచారంలో భాగంగా ఎవరి పనుల్లో వాళ్ళు బిజీగా ఉండగా బర్రెలక్క విడియో ఇతర పార్టీల నేతలకు తలనొప్పిగా మారింది. పోలీస్ ప్రొటోక్షన్ కోసం ఆమె ఆడుతున్న డ్రామానా లేక నిజంగానే దాడి జరిగిందా? అన్న విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రక్షణ కల్పించాలంటూ పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్ ముందు తన టీంతో ధర్నాకు దిగడంతో ఏది వాస్తవము ఏది అవాస్తవము తెలియని పరిస్థితి దాపురించింది. ఏదేమైనా ప్రజాస్వామ్యంలో ఎన్నికల బరిలో నిలిచి ప్రచారం చేసుకునేఅవకాశం రాజ్యాంగం కల్పించినహక్కుగా భావించి అన్ని పార్టీలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోకుండా శాంతియుత వాతావరణం లోఎన్నికలు సజావుగా జరిగేటట్లుగా చూడాల్సిన బాధ్యత అన్ని పార్టీలపై ఉంది.

## గూడెంలో తప్పిన విద్యుత్ ప్రమాదం



**చిన్నంబావి, నవంబరు 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూడెం గ్రామంలో కురువ బీరయ్య గృహంలో మంటలు చెలరేగాయి. గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి మట్టిమిద్దె పూర్తిగా దెబ్బతిని నిత్యావసర వస్తువులు, దుస్తులు అగ్నికి ఆహుతయ్యాయి. సంఘటనా స్థలానికి గ్రామ సర్పంచ్ మామిళ్లపల్లి చక్రవర్తి, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజల సహకారంతో మంటలను పూర్తిగా ఆర్పించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా నివారించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వారి కుటుంబానికి అన్నివిధాలుగా తాను, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఆ కుటుంబానికి ప్రాణాపాయం తప్పడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.


షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన వస్తువులు

# ముగిసిన ఉర్సు షరీఫ్ మహోత్సవాలు


ఉర్సు ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న మతపెద్దలు

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు21 ప్రభాతవార్త:** కొల్లంపల్లిలో కొలువుదీరిన హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ హుసేనీ అష్రఫీ 549 ఉర్సు షరీఫ్ మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. నవంబర్ 19న, ఉర్సు ప్రారంభంలో దర్గాలో సర్వమత సదస్సు జరిగింది. దీనికి సయ్యద్ షా మహమ్మద్ ఉల్ హుస్సేనీ సజ్జాదా నాషిన్ గోగి షరీఫ్ అధ్యక్షత వహించగా, సయ్యద్ షా జలాల్ హుస్సేనీ అష్రాఫీ జలాలీ సజ్జాద్ నాషిన్ బర్గా ఖతాలియా కొల్లంపల్లి, ఇంఛార్జి ఆల్ ఇండియా సూఫీ సజ్జాదా నాషిన్ కౌన్సిల్ తెలంగాణ పర్యవేక్షించారు. అసర్ నమాజు అనంతరం దర్గాలో ఉత్సవ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఇషా ప్రార్థన అనంతరం ఖతాలియా ఖాన్ఖా ఆధ్వర్యంలో సాధువుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియా కొల్లంపల్లి విద్యార్థులు ప్రదర్శించిన విద్యా ప్రదర్శన జరిగింది. అనంతరం మహానుభావుల సభ జరిగింది. ముఖ్య అతిథిగా మౌలానా ముఫ్తీ సయ్యద్ జియావుద్దిన్ నక్షబందీ అధ్యక్షుడు ముఫ్తీ జామియా నిజామియా హైదరాబాద్ పాల్గొన్నారు. మౌలానా ప్రసంగిస్తూ సాధువుల పుణ్యక్షేత్రాల నుంచి మానవత్వం సందేశం అందుతుందన్నారు. అల్లా సాదు సన్యాసులు ప్రతిఫల మార్గంలో ఉన్నారని, మనం కూడా ప్రతిఫల మార్గంలో నడవాలని, ఈ సందర్భంగా ఆయన అల్లా సాధువుల గొప్పతనాన్ని సవివరంగా వివరించారు. సమావేశానికి మౌలానా షఫాత్ అలీ నిజామీ మోడరేట్ చేశారు. నవంబర్ 20 సోమవారం ఫజ్ర్ ప్రార్థన తర్వాత, కతాలియాలోని సదంల్ మఠం నుండి ఊరేగింపు బయలుదేరింది. అది దర్గా షరీఫ్‌కు చేరుకుంది. సజ్జదా నాషిన్ మఖ్దూం ఖ్వాజా సయ్యద్ షా జలాల్ హుస్సేనీ అష్రాఫీ జలాలీ ఆధ్వర్యంలో సదంల్ మాలి కార్యక్రమం జరిగింది. సాయంత్రం ప్రార్థన తరువాత దర్గాలో ఖవ్వాలి సభ జరిగింది. ఉర్సు వేడుకల్లో అతిథులు, సయ్యద్ హిదయతుల్లాఖాద్రి, సజ్జదా నాషిన్ బర్గా ప్రమియా మొహల్లా గుల్బర్గా, సయ్యద్ ముఖ్తార్ పాషా తవక్లీ ఆడం రోజా, సయ్యద్ వలీవుల్లా హుస్సేనీ సజ్జాదా గోగి షరీఫ్ సోదరుడు, సయ్యద్ అష్రఫ్ రజా హుస్సేనీ, రాయచూర్ సయ్యద్ ఖుబులుల్లా హుస్సేనీ, సజ్జదా బర్గా సోదరుడు షారాజు ఖతాల్ హుస్సేనీ, సయ్యద్ లియాఖత్ హుస్సేనీ, రిజ్వీ సజ్జదా నాషిన్ బర్గా హుస్సేనీరిజ్వి, సజ్జదా నాషిన్ బర్గాహ్, హుస్రత్‌నగర్, అబ్దుల్ షాహబ్, సజ్రత్ అమ్రు, సయ్యద్ అన్వర్ హుస్సేనీ, బంద నవాజీ, సయ్యద్ జలాల్ హుస్సేనీ షమీమ్, కోయిల్‌కొండ సయ్యద్ మఖ్దూం హుస్సేనీ, మల్కారంతో పాటుపలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు. సభ ముగింపు సందర్భంగా సజ్జాదా బర్గా ఖతాలియా కొల్లంపల్లి వారసుడు మౌలానా సయ్యద్ అహ్మద్ హుస్సేనీ అష్రఫీ జలాలీ, ముస్లిం పెద్దలకు, వారి శిష్యులకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఫజ్ర్‌నమాజు అనంతరం మహ్ఫిల్ కల్, తస్బీమ్ ఆశీర్వాదాలు నిర్వహించారు. 549వ వార్షిక ఉర్సు షరీఫ్‌లో గుజరాత్, బొంబాయి, కళ్యాణ్, భివాండి, పుణె, షోలాపూర్, గుల్బర్గా. రాయచూర్, గోగి షరీఫ్, నారాయణపేట, తాండూరు, మహబూబ్‌నగర్, యాద్గిర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. 549వ ఉర్సు ఖతాలియా కొల్లంపల్లి అత్యంత భక్తి శ్రద్ధలతో ముగియగా కార్యక్రమంలో సయ్యద్ దస్తగిర్ హుస్సేనీ, బ్రదర్ సజ్జాద సయ్యద్ ఆరీఫ్ ఖాద్రీ, సయ్యద్ మౌలానా యూనుస్ ఖాద్రి సగిరి, తాజుద్దిన్, జిల్లా కో ఆప్షన్ మొహమ్మద్ ఫజల్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 21 ప్రభాతవార్త:** సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బుధవారం కోస్గి మండలంలో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సీఎం కెసిఆర్ పర్యటన సందర్భంగా కోస్గిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 200ల మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కోస్గిలో హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్ స్థలాలను ఎస్పీ పరిశీలించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీస్ బందోబస్తును మొత్తం 8 సెక్టార్లుగా విభజించి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీతెలిపారు. కోస్గిలోని పంచాక్షరి ఫంక్షన్ హాల్‌లో పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండి పక్కాగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు కె.సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్పీ యోగేష్ గౌతమ్


పాల్గొన్న పోలీస్ అధికారులు

## 26న దేవరకద్రలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం

### ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలి: మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

**కొత్తకోట, నవంబర్ 21, ప్రభాతవార్త:** ముదిరాజులకు అన్ని స్థానంలో సముచిత స్థానం, ఆత్మగౌరవాన్ని కల్పిస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. మంగళవారం కొత్తకోట మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన సన్మాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మత్స్యకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ ముదిరాజ్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు బాలరాజు ముదిరాజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 26న దేవరకద్ర పట్టణ కేంద్రంలో నియోజకవర్గపరిధిలోని అన్ని గ్రామాలయుదిరాజుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముదిరాజుల పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్నాళ్లు మనల్ని ఓటు బ్యాంకు కోసం వాడుకుందని ఏనాడు మనల్ని పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీలో ముదిరాజులకు టికెట్లు ఇవ్వకుండా రెడ్లకు డబ్బులు ఉన్నవారికి కోట్ల రూపాయలకు అమ్ముకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజుల ఆర్థిక అభివృద్ధి కోసం చెరువులో చేపపిల్లలు, మత్స్యకారులకు మోటర్ సైకిల్లు, వాహనాలు, బోట్లు, ఐస్ బాక్సు లు ఇవన్నీ ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. మత్స్యకారులకు ప్రవేశపెట్టి అందుకున్నదని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ చెన్నకేషవరెడ్డి, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, గాడిల ప్రశాంత్, బాలనారాయణ, రంగాస్వామి, అమ్మపల్లిబాలకృష్ణ, వాకిటి బాలరాజు, దారమోని నాగరాజు, వాకిటి నర్సింహ, డిసి రాములు, మొగులయ్య, నక్కల చిన్న నర్సింహ, అంజన్న, నక్కల శాంతన్న, హోటల్ రాజు, బక్క గోవర్దన్, నర్సింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న వికలాంగులు,వృద్ధులు

**వీపనగండ్ల, నవంబర్ 21, ప్రభాతవార్త:** వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ ఉమ్మడి మండలాలలో వికలాంగులకు, వృద్దుల కోసం ఎన్నికల సంఘం ఆదేశానుసారం పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమం ఎంపీడీవో ఆధ్వర్యంలో, మైక్రో అబ్జర్వర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఓటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఉమ్మడి మండలాలలో 33 మంది ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల సంఘం ఈ సంవత్సరం వృద్దుల కోసం, వికలాంగుల కోసం పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవడానిక ఇబ్బంది పడుతున్నారని ఉద్దేశంతో ఇంటి వద్దనే ఉండి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా కార్యక్రమం చేపట్టగం జరిగిందని వారు తెలియజేశారు. అధికారుల వివరాల ప్రకారం వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలో గోపల్ దిన్నే, కల్వరాల, సంగినేనిపల్లి, బొల్లారం, నాగర్ల బండ తండా, వల్ల భాపురం గ్రామపంచాయతీలలో మొత్తం 18 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని తెలియజేశారు. అదేవిధంగా చిన్నంబావి మండలంలో 12మంది, పాన్గల్ మండల నుండి ముగ్గురు చొప్పున వృద్దులు, వికలాంటులు తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా వికలాంగులు, వృద్దులు మాట్లాడుతూ మా ఇబ్బందులను గుర్తిస్తూ ఎన్నికల సంఘం ఈ కార్యక్రమం తీసుకొచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.


పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకుంటున్న దృశ్యం

# పకడ్బంది ఏర్పాట్లతో హోమ్ ఓటింగ్

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో మంగళ వారం నుండి పకడ్బందీగా ఏర్పాట్లతో హెూమ్ ఓటింగ్ ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ హెూమ్ ఓటింగ్, పోలింగ్ రోజున వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, ఎపిక్ కార్డులు ముద్రణ, పంపిణీ, సువిధ యాప్, సివిజిల్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికలఅధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఎన్నికల ప్రధాన అధికారి వివరిస్తూ హెూమ్ ఓటింగ్‌కు సంబంధించి అభ్యర్థులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించి రోజువారీ నివేదికను నిర్ణీత ప్రోఫార్మాలో పంపించాలని సూచించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల రోజున పట్టణ ప్రాంతంలో వందశాతం ఇన్సైడ్ వెబ్ కాస్టింగ్ చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో బయటి వైపున సైతం వెబ్ క్యాష్టింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన ఓటర్లకు సంబంధించి ఎపిక్ కార్డులు ముద్రించి వందశాతం పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 437 మంది హెూమ్ ఓటర్లను గుర్తించి మంగళవారం నుండి ఓటింగ్ పై పూర్తి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ రోజున ఇన్ సైడ్ వెబ్ క్యాస్టింగ్ వంద శాతం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారి ఎస్ తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.




## వనపర్తి ఎమ్మెల్యేలు విద్యావంతులు

- రేపటి మన ప్రాంతం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది
- వనపర్తిలో ఎన్నో విద్య సంస్థలను తీసుకోచ్చాను
- పూర్వపు విద్యార్థుల టిఎస్ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల


మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో సురవరం ప్రతాప్‌రెడ్డి నుండి మొదటుకుని నేటి వరకు పని చేసిన ఎమ్మెల్యేలు విద్యావంతులని.. రేపటి మన ప్రాంతపు అభివృద్ధి దిశగా ముందుకు సాగు తున్నానని మంత్రి. నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీతార పంక్షన్‌హల్‌లో జరిగిన పూర్వపు విద్యార్థుల టిఎస్ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాజి ఎమ్మెల్యే రావుల చంద్ర శేఖర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వనరులు ఉండి కూడా 10 ఏండ్ల కింద వరకు చాలా కష్టాలు ఎదురుకున్నామని.. కడుపు నిండితే చాలు అనుకునే స్థితి నుండి గడిచిన 10 ఏండ్లలో సౌకర్య వంతమైన జీవితం వరకు వచ్చిందన్నారు. వనపర్తిలో ఎన్నో విద్య సంస్థలను తీసుకుని రావడం జరిగిందన్నారు. సమైక్య రాష్ట్రంలో రెండు లిఫ్ట్‌లను ఆరోజుల్లో రావుల చంద్రశేఖన్‌రెడ్డి తీసుకుని రావడం చాలా హర్షించదగ్గ విషయమని గుర్తు చేశారు. ప్రజల అభివృద్ధి చేయాలనే తప్ప వేరే ఉద్దేశ్యం కాదని ఎవరూ తప్పుగా అనుకోవద్దన్నారు. అపజయాన్ని ఎదురుకున్న వాడే విజయాన్ని వరించ గలరని.. విద్యావంతులు మేధావులు మాట్లాడే మాటలు కూడా కొన్ని సంద ర్భాలు ఆలోచింప జేసేలా ఉంటాయని పేర్కొన్నారు.

**విభజన చట్టంలోని అంశాలను అమలు పరిచిన పార్టీ బిఆర్ఎస్ : మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి..** విభజన చట్టంలోని అంశాలను అమలు పరిచిన పార్టీ బిఆర్ఎస్ అని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ విభజన జరిగితే ఎం జరుగుతుంది అనే అంశం పై దాదాపు రెండు గంటల సేపు మాట్లాడడం జరిగిందని, అప్పుడు మాట్లాడిన మాటలన్నీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరు వాత చాలా వరకు చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కండ్ల ముందు పెట్టింద న్నారు. అనుక్షణం ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని చూసి పార్టీలో చేరడం జరిగిందన్నారు.

**మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు:** ఖిల్లా ఘనపురం నుండి మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో 20మంది కాంగ్రెస్ యువకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కే సగరుల మద్దతు

- తెలంగాణ రాష్ట్ర సగర (ఉప్పర) సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్



**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని యావత్ సగర జాతి ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర సగర (ఉప్పర) సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో జిల్లా సగర సంఘం అధ్యక్షులు, సర్పంచ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్‌తో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో సగరులు మొత్తం భారతీయ రాష్ట్ర సమితికి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తొమ్మిదిన్నరేళ్ల కెసిఆర్ పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో పథకాల ద్వారా ప్రయోజనం చేకూరిందని, ముఖ్యంగా భవన నిర్మాణ రంగ కార్మికులుగా ఉన్న సగరులను జిఓ నంబర్ 29 తెచ్చి కాంట్రాక్టర్‌లు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక చొరవతో సగరుల ఆత్మగౌరవ భవనానికి కోకాపేటలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయింపజేయడంతో పాటు రెండు కోట్ల నిధులు సైతం ఇచ్చి భూమిపూజ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక సంఖ్యలో సగర జనాభా ఉందని, వారంతా ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తారని వెల్లడించారు. జిల్లా కేంద్రంలో సగరులు శ్రీనివాస్‌గౌడ్ గెలుపుకోసం ప్రత్యేకంగా పని చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు ప్రణీల్ చందర్ మాట్లాడుతూ గత అయిదేళ్ల కాలంలో 700 కోట్ల రూపాయల నిధులు తెచ్చి శ్రీనివాస్‌గౌడ్ పాలమూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి రూపురేఖలు మార్చారని అన్నారు. అప్పుడు తెలంగాణ ఎట్లుండే, ఇప్పుడు తెలంగాణ ఎట్లుండే అని చూడటానికి పాలమూరులో జరిగిన అభివృద్ధే నిదర్శనం అన్నారు. పక్కనే ఉన్న జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల్లో కూడా గణనీయంగా అభివృద్ధి జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా సగర సంఘం ప్రధాన కార్యదర్శి సత్యంసాగర్, జిల్లా సలహాదారులు బంగారి హనుమంత్‌సాగర్, బుడ్డన్న సాగర్, రవిందర్‌సాగర్, జాతీయ నాయకులు ఉదయ్‌సాగర్, తిరుమల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలి

**చిన్నచింతకుంట, నవంబరు21 ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రవిశంకర్ కోరారు. మంగళవారం పాఠశాలలో ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రార్థన సమయంలో మాదిరి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను విద్యార్థులకు చూపిస్తూ ఓటువేసే విధానాన్ని వివరించారు. ఓటువేసే విధానాన్ని ఇంటికి వెళ్లిన తర్వాత తల్లిదండ్రులకు వివరించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్ పనితీరు ఏ విధంగా ఉంటుందో విద్యార్థులకు వివరించారు. పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలుపద్మజ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని అన్నారు. 18 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పద్మజ కోరారు. మంచి వ్యక్తిని ఎన్నుకోవడానికి ఇదే సరైన సమయమన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తెలుగు భాషోపాధ్యాయుడు గుముడాల చక్రవర్తిగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలగకుండా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడానికి ఎన్నికల సంఘం సి విజిల్ పేరిట ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేసిందన్నారు. వందశాతం ఓటింగ్ జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. ఓటర్లలో చైతన్యం నింపేందుకు ప్రత్యేకంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో పోస్టర్లను అంటించి విస్తృత ప్రచారం చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. పాఠశాల విద్యార్థుల చేత మాదిరి ఎన్నికలను నిర్వహించి ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల అనురాధ, ఎల్లయ్య, ఆంజనేయులు, సాదియా ఫర్హాత్, కవిత తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేస్తాం

- ప్రజలపై దాడి చేసిన రౌడీముకలను అచ్చంపేటలో బొంద పెడుదాం..!
- దొరల రాజ్యంలో 18వేల వైన్స్‌లు
- కేసీఆర్ అచ్చంపేటకు ముఖ్యమంత్రి కదా..?
- చెంచు బిడ్డలకు డబుల్ బెడ్‌రూమ్స్ ఇవ్వలేదు
- 10 సంవత్సరాల్లో ప్రాజెక్టులు పూర్తి కాలేదు
- డిసెంబర్ 9న ఎల్బీనగర్ స్టేడియంకు రావాలి..

**ఇదే నా ఆహ్వానం : టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి/అచ్చంపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:** 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలనను కళ్లకు కట్టే విధంగా రాజ్యమేలుతున్న కల్వకుంట్ల కుటుంబ నిరంకుశ పాలనకు గోరి కట్టి తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేస్తామని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఎన్నో ఆశలతో తెలంగాణ రాష్ట్రానికి ఆత్మబలిదానం చేసిన విద్యార్థి, యువకులు, ఉద్యోగుల ఆశయాలను నేరవేర్చాలంటే ఇంది రమ్మ రాజ్యంతోనే సాధ్యమవుతోందని ఆయనపేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబ హస్తాల్లో బంధీ అయిన తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి పరిచి సుస్థిరమైన పాలన కొనసాగించేందుకు డిసెంబర్ 9న ఎల్బీనగర్ స్టేడియంలో జరిగే ప్రమాణ స్వీకారానికి ఇదే ఉత్సాహంతో నా ఆత్మీయ ప్రజలు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగం, నీళ్లు, నిధులు, నియామకాలు జరగలేదు కానీ 18వేల వైన్స్ షాపులు, 30వేల బెల్ట్ షాపులు వచ్చాయని ఆయన ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబంలో వచ్చిన ఉద్యోగాలను తొలగిస్తే తప్ప తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగాలు రావని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని చెంచు పెంటల్లో జీవిస్తున్న ప్రజలకు ఒక్క డబుల్ బెడ్‌రూం కూడా అందలేదని, అచ్చంపేట ప్రాంతాన్ని నిర్వీర్యం చేస్తూ దాడులు, దోపిడిలకు పాల్పడుతున్నారు తప్ప మరొక్కటి కాదని, జీవనం కోసం అల్లాడుతున్న చెంచు పెంటల సమస్యల పరిష్కారానికి ఎన్నడు కూడా కృషి చేయని సీఎం కేసీఆర్ అచ్చంపేట ప్రాంతానికి ముఖ్య మంత్రి కాదా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి పక్షపాతం చూపిస్తూ ఉత్తర తెలంగాణను అన్ని విధాల అభివృద్ధి పరిచి ఈ ప్రాంతంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ అచ్చంపేట ప్రాంతాన్ని ఆగం పట్టించారని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల రాజు తన అనుచరులతో కలిసి ప్రజా ప్రతినిధులను, ప్రజలపై దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ అందిన కాడికి దోచుకుంటూ ఆస్తులు కూడబెట్టుకుంటూ ప్రజలపై దాడి చేసిన రౌడీముకలను రానున్న ఈ ఎన్నికల్లో అచ్చంపేటలో బొంద పెడుతామని ఆయన దుయ్యబట్టారు. అచ్చంపేట నియోజకవర్గంలో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్య కర్తలు అనుకున్నది సాధించాలంటే ఇదే ఉత్సాహంతో నవంబర్ 30న నిర్వహించే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే సాధ్య మవుతుందని, నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి చెందిన 75 సంవత్సరాల తర్వాత మీ ప్రాంత బిడ్డకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగున్న రాజకారుల పాలనను అంతమొందించేందుకు నాయకత్వం వహించాలని అనుమతులు ఇచ్చిందని, ఈ అవకాశాన్ని ఈ ప్రాంత బిడ్డపై ప్రేమాభిమానులు చూపించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీటిని అందించాల్సిన బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కూడా ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ తెలంగాణను మాగాణిగా మారుస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారే తప్ప ఎక్కడ అమలైందని ప్రశ్నించారు. పాలమూరు జిల్లా ప్రజలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వచ్చిన కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించి పంపిస్తే పాలమూరుకే పంగనామం పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. పాలమూరు సస్యశ్యామలం చేస్తానని వాగ్దానాలు చేయడానికి సమయం దొరికింది కానీ పాలమూరు వలసలను నివారించడానికి 100 కోట్ల నిధులు తీసుకొచ్చి తన నియోజకవర్గాల్లో అభివృద్ధి పర్చుకున్నారే తప్ప పాలమూరు వలసలను ఆపలేదని ఆయన గుర్తు చేశారు. విజయభేరి బహిరంగ సభకు విచ్చేసిన రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అమ్రాబాద్ జెడ్పీటీసీఅనురాధ శాలువాలతో సన్మానించారు. అదే విధంగా గొల్లకుర్మలఆచారం ప్రకారంరేవంత్‌రెడ్డికి గొంగడి,గొర్రెపిల్లను బహుకరించి, రైతు బిడ్డకు నాగలిని అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, జెడ్పీ వైస్ చైర్మన్‌ఠాకూర్ బాలాజీసింగ్,అచ్చంపేటమార్కెట్ వైస్ చైర్మన్‌చంద్రశేఖర్‌రెడ్డి,అమ్రాబాద్ జెడ్పీటీసీ చిక్కుడు అనురాధ వంశీకృష్ణ, ఉప్పునుంతల ఎంపీపీఅరుణ నర్సింహ్మారెడ్డి,జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, అడ్వకేట్ రాజేందర్, నాయకులుడాక్టర్ మోపతయ్య, మంత్రునాయక్, కాశన్న యాదవ్ ,చారకొండవెంకటేష్,కపిలవాయిచంద్రమోహన్, పండిత్‌రావు, పాండురంగారెడ్డి,కృష్ణారెడ్డి,పరుశరాములు,రమేష్‌గౌడ్, జనార్ధన్ తదితరులు ఉన్నారు.



రేవంత్‌రెడ్డికి గొంగడి, గొర్రె పిల్లను బహుకరిస్తున్న దృశ్యం



విజయభేరి బహిరంగ సభలో వంశీకృష్ణకు మద్దతివ్వాలని సూచిస్తున్న రేవంత్‌రెడ్డి



బహిరంగ సభకు విచ్చేసిన ప్రజానీకం

# అలంపూర్‌లో అహంకారానికి, ఆత్మగౌరవానికి జరుగుతున్న ఎన్నికల పోరు

- ఎస్సీ రిజర్వుడు స్థానంలో అగ్రవర్ణాల ఆధిపత్యం
- కాంగ్రెస్ పార్టీ ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి మంద జగన్నాథం

**ఇటిక్యాల,నవంబరు21 ప్రభాతవార్త:** అలంపూర్ ఎస్సీ నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు అహంకారానికి ఆత్మగౌరవానికి జరుగుతున్న ఎన్నికలని ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ అగ్రవర్ణాలలోని పేదవారు ఎన్నికల్లో సరైన తీర్పు చెప్ప ఆత్మగౌర నిలబెట్టుకోవాలని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి పార్టీని బ్లాక్‌మెయిల్ చేసి తన మద్దతుదారుడికి టికెట్ ఇప్పించుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ ఎంపి మంద జగన్నాథం ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో బహుజనులకు అన్యాయం జరుగుతుందని 75 ఏళ్ల భారత స్వాతంత్రంలో అలంపూర్ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వుడు స్థానంలో కూడా అగ్రవర్ణాలదే ఆధిపత్యం ఉంది కనీసం అభ్యర్థిని ఎంపిక చేసుకునే స్థాయి బడుగు బలహీన వర్గాలకు లేదని విమర్శించారు. అహంకారంతో ఎస్సీలను చిన్నచూపు చూస్తున్నారని ఈ ఎన్నిక అభ్యర్థికి ఓటేసే ముందు ఆత్మగౌరవం కోసం పోరాడుతున్న అభ్యర్థి సంపత్‌కుమార్‌కు అండగా నిలవాలని కోరారు. తాను ఉద్యమంలో పోరాడి సోనియాగాంధిని కాంగ్రెస్ పార్టీని ఒప్పించి తెలంగాణ సాధించామని ఉమ్మడి రాష్ట్రాన్ని చీల్చి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించకుండా ఆ ఎన్నికల్లో ఓడించారని గుర్తు చేశారు. నిజానికి ఏదైనా సహాయం చేస్తే వారిని మనము గుర్తుపెట్టుకుంటామని తెలంగాణ ప్రజలు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధిని కాంగ్రెస్ పార్టీని ఆదరించలేకపోయారన్నారు. అలంపూర్ నియోజకవర్గంలోని ఎస్సీ రిజర్వుడు స్థానంలో చదువుకున్న వాళ్లు మేధావులు, విద్యావంతులు ఉన్న నియోజకవర్గంలో ఎమ్మెల్సీ చల్లా వెంకటామిరెడ్డి ఎనిమిది నెలల క్రితం బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్సీ పదవి పొంది రాజ్యాంగ పరంగా అభ్యర్థుల ఎంపికను పక్కన పెట్టి పార్టీని నమ్మించి తన సొంత మనిషికి అలంపూర్ టికెట్ ఇప్పించుకున్నారని విమర్శించారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు అహంకారానికి ఆత్మ గౌరవానికి జరుగుతున్న ఎన్నికలని అలంపూర్ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అగ్రవర్ణాలలోని పేదల ఆత్మ గౌరవం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్‌ను బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలో మరోవారం రోజుల్లో ఎన్నికల పోరు ఉధృతం అవుతుందని, ఎన్నికలు ప్రజలు ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు. అంతేకాక బుధవారం అయిజ పట్టణంలో జరిగే కాంగ్రెస్ పార్టీ ప్రజాగర్జన సభకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నాయకురాలు విజయశాంతి హాజరవుతున్నట్లు అలంపూర్ నియోజకవర్గంలోని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కర్ణాటక రాష్ట్రంలోని చిలికేర ఎమ్మెల్యే రఘుమూర్తి, కాంగ్రెస్ యువ నాయకుడు మంద శ్రీనాథ్, బలిగేర నారాయణరెడ్డి, సర్పంచ్ జోగుల రవి, వెంకటేష్ యాదవ్, బీచుపల్లి యోహాన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి మంద జగన్నాథం, కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు ఎమ్మెల్యే రఘుమూర్తి

# స్వేచ్ఛగా నిర్భయంగా ఎన్నికలు నిర్వహించాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 21 ప్రభాతవార్త:** స్వేచ్ఛగా,నిర్భయంగా శాంతియుత వాతావరణంలో శాసనసభ ఎన్నికలను నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా సెక్టోరల్ అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం ఐడిఓసిలో సెక్టోరల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికలలో సెక్టోరల్ అధికారులది కీలకపాత్ర ఉంటుందని, ముఖ్యంగా పోలింగ్‌కు ముందురోజు, పోలింగ్ రోజున పూర్తి అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ఇబ్బంది రాకుండా విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈవిఎంలు పూర్తిగా సెక్టోరల్ అధికారుల భద్రతలోనే ఉంటాయని, ఎక్కడైనా ఈవిఎంలకు సమస్య ఎదురైనప్పుడు తక్షణమే వాటిని మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్‌కు సంబంధించి ఓటుశాతాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రం పరిధిలో ఎక్కువ మంది ఓటర్లు గుమికూడకుండా చూసుకోవాలని ఓటువేసిన వారందరూ ఎప్పటికప్పుడే వెళ్లిపోయేలా చర్యలు చేపట్టాలని, పోలింగ్ కేంద్రంలో ఏదైనా టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓట్ తదితర సమస్యలు తలెత్తినప్పుడు ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులకు సూచన ఇచ్చే విధంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలతో పాటు, ఇతర అన్ని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలని, పోలింగ్‌కు ఇంకా వారం రోజుల సమయం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ నిర్వహించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ఇదివరకు తీసుకున్న శిక్షణ కార్యక్రమాలకు పునశ్చరణ తోడ్పడతాయని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎన్నికల సంఘం అనుమతించిన వారిని మాత్రమే అనుమతించాల్సి ఉంటుందని తెలిపారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు డా. కుందన్‌యాదవ్ మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, అడిషనల్ ఎస్పీ రాములు, ట్రైనింగ్ నోడల్ అధికారి, డీఈఓ రవిందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్ మిశ్రా

# ఎన్నికల విధులలో అధికారులు బాధ్యతగా పని చేయాలి

## ఎన్నికల ఓటింగ్‌లో ఎలాంటి పొరపాట్లు జరగరాదు : గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**ఇటిక్యాల,నవంబరు21 ప్రభాతవార్త:** ఈనెల 30వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికలలో భాగంగా ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు బాధ్యతాయుతంగా అప్రమత్తంగా పని చేయాలని అలాగే ఎన్నికల ఓటింగ్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ఎన్నికల అంశాలపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రబెల్లి చౌరస్తా ఏకశిలా పాఠశాలలో ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఏపిఓలకు జరిగిన రెండవ రోజుశిక్షణకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వల్లూరు క్రాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో పిఓ, ఎపిఓలకు విధులు నిర్వహించిన అనుభవం ఉన్న పోలింగ్ కేంద్రాలలో అప్రమత్తంగా ఉండాలని ఈవిఎం, వివి ప్యాట్‌లపై అవగాహన పెంచుకొని ఎలాంటి పొరపాట్లు రాకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలని అధికారులకు సూచించారు. అలంపూర్ నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని 290 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు పోలింగ్ కేంద్రాలలో ఒక్క ఓటు కూడా దుర్వినియోగం కాకుండా బాధ్యతగా వ్యవహరించాలని పోలింగ్ రోజు అధికారుల అనుభవం ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించి నడుచుకోవాలని సూచించారు. పోలింగ్ సమయంలో సాయంత్రం సమయంలో ఒక ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో క్యూ ఉంటే వారికి సంతకంతో కూడిన టోకెన్లు ఇవ్వాలన్నారు. పోలింగ్ ముగిసిన సమయంలో నిబంధనల మేరకు పిఓ, ఎపిఓ ఇతర సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసే ఎన్నికల పోలింగ్‌ను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చూసుకోవాలని కోరారు. ఈ శిక్షణ సమావేశంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటి తహసిల్దార్ వేణుగోపాల్‌రెడ్డి,ఎపిడి నాగేంద్రం, ఎంపిడిఓరాఘవ, ఎంఈఓ రాజు, పలు మండలాల తహసిల్దార్లు, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి, ఆయా మండలాల రెవెన్యూ సిబ్బంది, పిఓ,ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన పిఓ, ఎపిఓలు



ఎర్రబెల్లి చౌరస్తా ఏకశిలా పాఠశాలలో పిఓ, ఎపిఓ శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## మాజీ ఎమ్మెల్యేకు ఘన సన్మానం



**కొత్తకోట,నవంబర్ 21,ప్రభాతవార్త:** కొత్తకోట మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మత్స్యకారుల దినోత్సవ వేడుకల సందర్భంగా కొత్తకోటకు వచ్చిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ను బిఆర్ఎస్ మండల ప్రధాన అమ్మపల్లి బాలకృష్ణ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు.అనంతరం మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ముమ్మరంగా పోలీసు తనిఖీలు

- రూ. 2.50 లక్షలు పట్టివేత

**చిన్నచింతకుంట,నవంబరు21 ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని లాల్‌కోట చౌరస్తాలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. మంగళవారం పోలీస్ తనిఖీలో భాగంగా వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన వెంగల్‌రెడ్డి మండలం మోజర్ల గ్రామానికి చెందిన వెంగల్‌రెడ్డికి చెందిన2లక్షల 50 వేలకు సరైన పత్రాలు చూపకపోవడంతో అట్టి నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఆర్. శేఖర్ తెలిపారు.

## చౌదర్‌పల్లి పోలింగ్ కేంద్రం పరిశీలన

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు21 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు డా. కుందన్‌యాదవ్ మంగళవారం మహబూబ్‌నగర్ మండలం చౌదర్‌పల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం జెపిఎన్‌సి సమీపంలోని ఎస్ఎస్‌టిని తనిఖీచేసి వారి పని తీరును పరిశీలించారు.

## నా హత్యకు భారీ కుట్ర..!

**టిప్పర్‌తో నా ఫార్చ్యూనర్‌ను ఢీకొట్టి చంపేందుకు యత్నించారు**

**సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనునాయక్ ఆరోపణలు**



మీడియా ముందు వివరాలు వెల్లడిస్తున్న సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనునాయక్



దుండగుల దాడిలో నుజ్జు నుజ్జయిన వాహనం( ఫైల్)

**బాలానగర్, నవంబరు21 ప్రభాతవార్త:** సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను నాయక్ హత్యకు భారీ కుట్ర పన్నారని, 50 కోట్ల విలు వచేసే భూ దందాలో రెండు కోట్ల సుపారీ కిరాయి హంతకులకు ఇచ్చి తన హత్యకు పక్కా స్కెచ్ వేశారని బాధితుడు శ్రీనునాయక్ మీడియా ముందు ఆరోపణలు వ్యక్తం చేశాడు. అంతేకాదు ఈ వ్యవహారంతో జడ్చర్ల రూరల్ సిఐ, శంషాబాద్ ప్రాంతానికి చెందిన మహెందర్, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మహెందర్,భాస్కర్ అనే వ్యక్తులు తన హత్యకు కుట్ర పన్నారంటూ మీడియా ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం శ్రీను నాయక్ తన అనుచరులతో కలిసి మీడియా ముందు కు వచ్చారు. ఈనెల17వ తేదీ సాయంత్రం ఏడు గంటల సమయంలో హైదరాబాద్ నుండి బాలానగర్ వెళ్తుండగా షాద్‌నగర్ పట్టణ శివారులోని చిలకమర్రి బస్‌స్టాప్ వద్ద తన ఫార్చునర్ వాహనాన్ని టిప్పర్ ద్వారా పథకం ప్రకారం ఢీకొట్టి చంపే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ ఘటనలో తప్పించుకొని పారిపోతుండగా కొంతమంది కత్తులు, రాడ్లు పట్టుకొని తనను వెంబడించారని మీడియా ముందు పేర్కొన్నారు. షాద్ నగర్ పట్టణంలో నుండి వాహనాన్ని పోనివ్వాలని చెప్పగా డ్రైవర్ వద్దు అని బలవంతంగా బైపాస్ రోడ్డులో తీసుకెళ్లాడని ఫోన్‌లో చేపలు వచ్చాయన వండాలంటూ నిందితులకు అర్థమయ్యే భాషలో కూడా క్లూ ఇచ్చాడని శ్రీనునాయక్ చెప్పారు.అదే సమయంలో డ్రైవర్ సడన్‌గా తన కారు ఆపిదిగి పారిపోయాడని, అదేక్షణంలో టిప్పర్ వచ్చి తన వాహనాన్ని ఢీ కొట్టిందని, టిప్పర్ ఢీకొట్టిన సమయంలో బండి నుజ్జునుజ్జయిందని తాను మాత్రం ప్రాణాలతో తప్పించుకోగలిగానని అన్నారు. రెండు కోట్ల సుపారి... తన హత్యకు జడ్చర్ల రూరల్ సిఐ జములప్ప, శంషాబాద్ కనకమామిడికి చెందిన మహెందర్ ముదిరాజ్, తిమ్మాపూర్‌కు చెందిన మహెందర్ మరో వ్యక్తి భాస్కర్‌కిరాయి హంతకులకు రెండు కోట్ల సుపారి ఇచ్చాడని శ్రీను నాయక్ సంచలనఆరోపణలు చేశారు. గతంలోనే సిఐ జములప్ప పాత్రపై రాజాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని అతని వల్ల తనకు ప్రాణహాని ఉందని పేర్కొన్నారు. జములప్ప పాత్రపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మానవ హక్కుల కమి షన్‌తో పాటు ఢిల్లీలో జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన హత్యకు కుట్ర పన్నిన వారిలో షాద్‌నగర్‌కు చెందిన వారిది కూడా కొంతమంది హస్తం ఉందని వారి పేర్లు కూడా త్వరలో అనుమానాలు నిర్ధారించుకొని వెల్లడి స్తానని చెప్పారు. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో హత్య సంఘటన ప్రయత్నం జరిగినప్పుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వస్తే సిఐ జములప్ప పేరును ఫిర్యాదులోపోలీసులు రాయనివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే జములప్పకు స్థానిక పోలీసులు కూడా సహకరిస్తున్నారని ఆరోపణలు చేశారు.

**నన్ను కాపాడండి మీడియా మిత్రులను వేడుకున్న సేవాలాల్..** శ్రీను నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మీడియా సమావేశంలో తనకు ప్రాణహాని ఉందని తనను ఖచ్చితంగా చంపేస్తారని మీడియా సాక్షిగా చెబుతున్నాను,వీరి బారినుండి ఒక గిరిజనుడిని కాపాడండి అంటూ వేడుకున్నాడు. బాలానగర్ హిల్‌పార్కు హోటల్ స్థల విషయంలో సర్వే నంబర్ 69లో గల 8 వేల గజాల స్థలం 50 కోట్ల విలువని దీనిపై జములప్ప అనుచర వర్గం కన్ను వేసిందని ఆరోపించారు. 50 కోట్ల ప్రాపర్టీ దక్కించుకోవడానికి రెండు కోట్ల సుపారి ఇచ్చి తన అడ్డు తొలగించుకునేందుకు ప్లాన్ చేశారని అన్నారు. మీడియా ద్వారా చెబుతున్నానని తనకు ఏమైనా జరిగితే సిఐ జములప్ప, మహెందర్ ముదిరాజ్, భాస్కర్ మహెందర్ కారణమని చెప్పారు. ఈ సంఘటనపై ఇతర ప్రాంత ఏసిపితో విచారణ జరపాలని కోరారు. తనపై రౌడీషీట్ ఉన్నందుకు తనను అరాచకశక్తిగా చిత్రీకరించి ఈ ముసుగులో పోలీసులు ఇతర నాయకులు తనపైకుట్ర చేస్తున్నారని అన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పలు పత్రాలను, సంబంధించిన ఫోటోలు మీడియా ముందు ప్రదర్శించారు.

**కేసు నమోదు చేసాం ఒకరిని రిమాండ్‌కు పంపించాం: సిఐ ప్రతాప్ లింగం**

శ్రీను నాయక్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి టిప్పర్ డ్రైవర్ రవిని రిమాండ్‌కు తరలించామని షాద్‌నగర్ పట్టణ సిఐ ప్రతాప్ లింగం మీడియాకు తెలిపారు. ఈ విషయమై మీడియావివరణ కోరగా ఆయనఈ విధంగా వివరాలు చెప్పారు. మరో ఇద్దరిని అదుపులోకితీసుకునివాస్తవాలు ఏమిటో విచారిస్తున్నామని సిఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

**వెల్దండ, నవంబర్ 21 ప్రభాతవార్త:** వెల్దండ మండలం రాఘాయి పల్లి గ్రామానికి చెందిన సామ గణేష్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి దురదృష్టవశాత్తు కాలు తొలగించారు. చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్న గణేష్‌ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి బాధితుడిని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందిం చారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, గణేష్, బుచ్చిరెడ్డి, గిరి, తిరుపతయ్య, వీరయ్య, శ్రీరామ్‌ఉన్నారు

## పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా మౌలిక వసతులుండాలి...

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 21 ప్రభాతవార్త:** జిల్లాకేంద్రంలోని పలు పోలింగ్‌కేంద్రాల్లో సౌకర్యాలు, ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పరి శీలించారు. నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 111, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 103,106 పోలింగ్ కేంద్రాలను ఆ యన పరిశీలించారు. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లడం, పోలింగ్ కేంద్రాల్లోని వసతి ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండేలా ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది ముందురోజు ఉండేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల స్లిప్పులను 100 శాతం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్ఐ ఆబేద్ అలీ, కలెక్టర్ పీఎస్ ఖాజామైనుద్దిన్, బీఎల్ఓలు తదితరులు ఉన్నారు.

## ఈ నెల 22న మక్తల్‌లో జరిగే బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయండి..



**అమరచింత, నవంబర్ 21, ప్రభాత వార్త :** మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 22న బిజెపి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏ ర్పాటు చేశామని బిజెపి పట్టణ అధ్యక్షు లు క్యామ కార్యాలయంలో ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మక్తల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్ రెడ్డికి మద్దతుగా భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు ము ఖ్య వక్తగా హుజూరాబాద్ బిజెపి ఎమ్మె ల్యే ఈటల రాజేందర్ హాజరవుతున్నా రని ఆయన తెలిపారు. తెలంగాణ రా ష్ట్రంలో అవినీతి పాలన పార తోలడానికి తెలంగాణ ప్రజల సిద్ధంగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, మెరువ రాజు, మహంకాళీ శ్రీనివాసులు, నరాల నారాయణ, మురారీ అశోక్ కుమార్, దుబాయి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నీలి విప్లవం రావాలి..

**జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మేకల సురేంద్రబాబు**



**వీపనగండ్ల, నవంబర్ 22, ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా మత్స్య కారుల సంఘం అధ్యక్షులు మేకల సురేంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తెలంగాణ ప్రభుత్వం రాయితీలు ప్రకటించాలని, అదే వి ధంగా ప్రతి సంవత్సరం మత్స్యకారులకు బీమా, ఆరోగ్య భద్రత కల్పించాలని, చెరువులలో, రిజ ర్వాయర్లలో చేపల పెంపకం కోసం అధికంగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొలమోని ధర్గేష్, సొసైటీ మాజీ అధ్యక్షులు బొలె మోని వెంకటస్వామి, సింగనమోని స్వామి, ఆకుల బాల స్వామి, కొలగారి కృష్ణయ్య, రవి, సురేష్, లక్ష్మయ్య, పుల్లయ్య, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్న ప్రభుత్వ ఉద్యోగులు..

మొదటి పేజీ తరువాయి భాగం..



తమ తమ ఓట్లను వేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించి ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో జరిగే విధంగా ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈనెల 22 నాడు నారాయణపేట 73 మక్తల్ 77 నియోజకవర్గాలకు సంబంధించి అంగవైల్యం కలిగిన ఓటర్లు 80 సంవత్సరాలకు పైబడిన వృద్ధ ఓటర్లకు వారి ఇళ్లవద్ద హోం ఓటింగ్ ప్రక్రియ చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రక్రియకు సంబంధించి రెండు శాసనసభ నియోజకవర్గాలలో పోటీలో నిలిచిన అభ్యర్థుల ఏజెంట్లకు ముందుగానే తెలియపరచడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అశోక్‌కుమార్, ఆర్డీఓ రామచంద్ర, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి..

మొదటి పేజీ తరువాయి భాగం..

గేట్లు కూడా అమ్మేస్తారని దుయ్యబట్టారు. మంచినీళ్లకు మళ్లీ ఇబ్బందులు తప్పవన్నారు. కావున మహబూబ్‌నగర్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓట్లప్పుడే వచ్చి మభ్యపెట్టే మోసం చేసేవారి మాయ మాటలు నమ్మొద్దని హితవు పలికారు. మహబూబ్‌నగర్‌లో జరిగే సీఎం ప్రజా ఆశీర్వాద సభలకు వేలాదిగా తరలిరావాలని కోరారు. సమావేశంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటి ఛైర్మన్ రహమాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులు సక్రమంగా నిర్వహించాలి..

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జి. రవినాయక్ .. పిఓ, ఏపీఓ, ఓపిఓలకు రెండవ విడత శిక్షణ..**





శిక్షణ కేంద్రంలో కలెక్టర్ జి. రవినాయక్



**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 21 ప్రభాతవార్త :** పోలింగ్ విధులపై ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జాగ్రత్తగా విని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ ప్రిసైడింగ్ అధికారులు సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలతో కోరారు. మంగళవారం నుండి జిల్లాలోని మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ విధులు నిర్వహిస్తున్న పిఓ, ఎపిఓ, ఓపిఓలకు రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్, జడ్చర్లలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గంలో విధులు కేటాయించిన పిఓ, ఓపిఓల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం ఎంవిఎస్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న పోలింగ్ విధులు సక్రమంగా నిర్వహించేందుకుగాను సిబ్బందికి రెండు విడతల శిక్షణ కార్యక్రమాలను ఇవ్వడం జరుగుతున్నదని, ఇందులో భాగంగానే మొదటి విడత ఇదివరకే శిక్షణ కార్యక్రమం పూర్తి చేయగా, మంగళ, బుధ, గురువారాలలో మరోసారి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో పిఓ, ఏపిఓ మరియు ఇద్దరు ఓపిఓలకు ఒక బృందంగా ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని, దీనివల్ల పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎవరైనా సందేహాలు వస్తే ఒక బృందంగా ఒకరికొకరు నివృత్తి చేసుకుని విధులు నిర్వహించుకునేలా ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందని, అందువల్ల పిఓలు, ఎపిఓలు, ఈవిఎంలపై ఇస్తున్న శిక్షణను జాగ్రత్తగా వినాలని, ఎన్నికల సంఘం జారీ చేసిన మాన్యువల్స్ బాగా చదువుకోవాలని, ఎలాంటి తప్పులు లేకుండా పోలింగ్ విధులు నిర్వహించాలని కోరారు. రెండో విడత శిక్షణ కార్యక్రమం అనంతరం పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, శిక్షణ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఉద్యోగులు వారి పోస్టల్ బ్యాలెట్‌ను అక్కడే వేయాలని కలెక్టర్ తెలిపారు. ఇతర జిల్లాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ మంగళవారం రాత్రి వచ్చే అవకాశం ఉందని వారికి సైతం పోస్టల్ బ్యాలెట్ వేసే అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దేవరకద్ర రిటర్నింగ్ అధికారి నటరాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి రవీంద్రనాథ్, ఆయా నియోజకవర్గ కేంద్రాల ఏఆర్ఓలు హాజరయ్యారు.

## ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

**- నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



ఈవీఎంలు, వీవీప్యాట్ల స్టాక్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 21 ప్రభాతవార్త:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన 259 పోలింగ్ కేంద్రాల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల స్ట్రాంగ్ రూమ్‌లు నిర్వహిస్తున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను కలెక్టర్ ఉదయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ యూనిట్‌పై బ్యాలెట్ షీట్‌ను సిద్ధం చేయడానికి సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, మరియు వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందిగా నిర్వహించాలని, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించి ఈవీఎంల పనితీరుపై పరిశీలించి వారికి పూర్తిస్థాయి నమ్మకాన్ని కలిగించాలని సూచించారు. ఈవీఎంల పనితీరు, బ్యాలెట్ మిషన్ ద్వారా ఓటింగ్ చేసే ఏ విధంగా ఓటింగ్ చూపిస్తుందో వీవీ ప్యాట్ ద్వారా వారికి చూయించాలన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల నెంబర్లను ఆయా కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల నిర్వహన తదితర అంశాల నిర్వహణపై ఆర్ఓను అడిగి తెలుసుకున్నారు. నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి చంద్రశేఖర్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి:జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 21 ప్రభాతవార్త :** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తేది 09.12.2023 రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నారాయణపేట జిల్లా కోర్టు, మరియు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు కోర్టు ఆవరణలలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్‌బౌన్స్, ఎలక్ట్రిసిటి చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ ఛాలన్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులుహాజై తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకుగాను వివిధ తేదీలలో న్యాయమూర్తులతో, పోలీసు అదికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనే, ఎక్సైజ్‌శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనే, న్యాయవాదులతోనూ, బ్యాంకు, చిట్‌ఫండ్ మేనేజర్లతో, కోర్టు కానిస్టేబుల్స్‌తో వేరు వేరు సమావేశాలు ఏర్పాటు చేసి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకరించి, కక్షిదారులకు లోక్ అదాలత్ వలన కలిగే మేలును మీ వంతుగా, మీ శైలిలో తెలపాలని ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి కోరారు. రాజీ పడదగు కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా రాజీ పడదగు పెండింగ్ కేసులను పరిష్కరించుటకు తగినన్ని బెంచీలను ఏర్పాటు చేసి, కక్షిదారుల సమయం వృధా కాకుండా, ఎటువంటి నిరుత్సాహానికి గురి కాకుండా, వీలైనంత త్వరలో కేసు పరిష్కరించబడేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు తమ వంతుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైనా, సందేహాలకైనా, ఏదేని న్యాయ సహాయం కోసమైనా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల మరింత సమాచారం కోసం 08506281129కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు.

## పేదల అకాంక్షలను నేరవేర్చేది కాంగ్రెస్:కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



విజయభేరి సభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**బిజినపల్లి, నవంబర్21 ప్రభాతవార్త:** తెలంగాణలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానాభివృద్ధి వంటి పేదల అకాంక్షలను నేరవేర్చేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఆ పార్టీ అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. బిజనపల్లిలో కాంగ్రెస్ పార్టీ విజయభేరిసభలో మంగళవారం మాట్లాడారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే ఈ సారి కందనూలు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమన్నారు. మా తండ్రి ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి నన్ను ప్రజల చేతుల్లో ఎందుకు పెట్టారో ఈ సభకు అశేషంగా తరలివచ్చిన ప్రజల అభిమానాన్ని చూస్తుంటే అర్థమవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. పదేళ్ల రాజకీయ జీవితంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అవినీతి, అక్రమాలతో నల్లమట్టి పేరు తెచ్చుకున్నారని, అదే మా తండ్రి 40 ఏండ్లుగా రాజకీయ రంగంలో ఉన్న మచ్చలేని నాయకుడిగా, సౌమ్యుడిగా పేరు తెచ్చుకోవడం నాకు గర్వంగా ఉందన్నారు. ఈ నెల 30న నిర్వహించే పోలింగ్ ఓట్ల ద్వారానే బుద్ది చెప్పి ఇంటికి సాగనంపాలన్నారు. జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రంలో ఆక్రమంగా తరలించుకుపోయిన నల్లమట్టి గుంతలు కనబడకుండా ఉండేందుకు నీళ్లతో నింపారే తప్ప ఆయకట్టు రైతులకు నీళ్లు ఇవ్వాల నే ప్రేమతో కాదని ఎద్దేవా చేశారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రేవంత్‌రెడ్డి సీఎం అవుతారని బీఆర్ఎస్ నాయకుల బెదిరింపులకు భయపడకుండా ధైర్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలు పేద ప్రజలను సంపన్నులను చేస్తాయన్నారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిన విషయాన్ని ప్రజలు గమనించాలని, తెలంగాణ ఇచ్చిన సోనియను ఆదరించాలన్నారు. బీఆర్ఎస్ సర్కార్ రైతుబంధు మినహా పేద రైతులకు చేసిందేమి లేదని విమర్శించారు. ఎంతో మంది రైతాంగానికి రుణమాఫీ ఇంకా అందలేదని, కౌలు రైతులు వేసిన పంట కోసం అప్పుల పాలయ్యారని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణలో రైతాంగానికి పెరిగిపోతున్న రుణభారంతో రైత్నులకు ఆత్మహత్యలే శరణ్యమయ్యాయన్నారు. ఈ నెల 30న నిర్వహించే పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలువాలని కోరారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థికసాయం..

**వెల్దండ, నవంబర్ 21 ప్రభాతవార్త:** వెల్దండ మండలం రాఘాయిపల్లి గ్రామానికి చెందిన సామ గణేష్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి దురదృష్టవశాత్తు కాలు తొలగించారు. చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గణేష్‌ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి బాధితుడిని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, గణేష్, బుచ్చిరెడ్డి, గిరి, తిరుపతయ్య, వీరయ్య, శ్రీరామ్‌తో పాటు తదితరులు ఉన్నారు.



ప్రమాద బాధితుడిని పరామర్శిస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

## పార్టీ పటిష్టతకు పాటు పడండి..!!

**- కార్మికులు, కార్యకర్తల సమావేశంలో మున్సిపల్, మండల పరిషత్ ఛైర్మన్లు..**



సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మిక నేతలు, సభ్యులు



సమావేశంలో ప్రసంగిస్తున్న భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి

**భూత్పూర్, నవంబర్ 21, ప్రభాతవార్త :** కార్యకర్తలు, కార్మికులు బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు పాటుపడాలని మున్సిపల్, మండల పరిషత్ ఛైర్మన్లు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కదిరే శేఖర్‌రెడ్డిలు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక కెఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటైన బీఆర్ఎస్ కార్యకర్తలు, ఇఫ్ట్ కార్మిక నాయకులు, కార్మికుల ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి జరుగుతోందని అన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఏఐటీయుసి, ఇఫ్టూ లాంటి కార్మిక సంఘాలు బీఆర్ఎస్‌కు సంఘీభావం తెల్పడంతో పాటు పార్టీలో చేరి గులాబి కండువాలు కప్పుకుని బీఆర్ఎస్‌లో చేరుతున్నాయని తెలిపారు. ఎన్నికల ముందు ఇతర పార్టీలు చెబుతున్న కల్లబొల్లి మాటలు నమ్మకుండా రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం పాటు పడే బీఆర్ఎస్‌ను రాబోయే ఎన్నికలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళీధర్‌గౌడ్, మొహ్మద్ సాధిక్‌తో పాటు కార్మిక నేత ఖలీల్, రాంమ్మోహన్, యేశమోని శ్రీనివాసలు, యేశమోని తిరుపతయ్యతో పాటు బీఆర్ఎస్ నాయ కులు మనెమోని సత్యనారాయణ, మేకల సత్యనారాయణ, తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్, బోరింగ్ నర్సింహులు, ఆకుల వెంకటయ్య, గడ్డం యాదయ్య, గడ్డం ప్రేమ్, గడ్డం రాములు, బజారు పరుశురాం, దొబ్బలి శ్రీశైలం, మునిస్వామి, గడ్డం భీమస్వామి, మాల విఠల్‌దాస్ వెంకటేష్ ఇతర కార్మిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.